


మా బస్సు విడిది యింటి ముందు ఆగిన దగ్గర్నుంచీ చూస్తున్నాను ఆ కుర్రాణ్ణి. ఇరవయ్యేళ్ళుంటాయేమో? ముట్టుకుంటే మాసిపోయేలా, పట్టుకుంటే కందిపోయేలా, సొగలా వున్నాడు.

కానీ చేసే పనులు మాత్రం.... గునపంతో బొండాలు వలవడం దగ్గర్నుంచి గులాబ్‌జాంలు అందించడం వరకూ ఘటోత్కచుడులా పని చేస్తున్నాడు. బస్ దిగగానే గోల్డ్‌స్పాట్, మధ్యానం భోజనాల తర్వాత యాంకీడూడిల్, మూడు గంటల వేళ టీ వగైరా... మెస్సు కూడుతో నోళ్ళు చచ్చిపోయి వున్న మాకు అతని ఆధ్వర్యంలోని ఈ ఏర్పాట్లు.... ఫైవ్‌స్టార్‌లో వున్నట్టుంది. మాకంటే చిన్నవాడు ఫైగా ఆడపెళ్ళి వాళ్ళ మనిషై పోయాడు గానీ లేకపోతే ఎంతగా పొగిడే వాళ్ళమో? బహుశః పెళ్ళికూతురి తమ్ముడై ఉండొచ్చనుకున్నాము.

పెళ్ళిళ్ళలో యిలా హడావుడి చేసే కుర్రాళ్ళని, అబ్బాయిల్ని చాలా మందిని చూసాను. ఓపిగ్గా ఆలోచిస్తే అలాంటి హడావుడి వెనక అందమైన కారణాలు దొరుకుతాయి. ఏ వాలు జళ్ళ మరదలు పిల్లో వచ్చి ఏం బావా? అక్కయ్యగారి పెళ్ళి మొత్తం నీ చేతుల మీదే నడిపిస్తున్నావే? అనడమో, మన చంటాడు పని మంతుడు కనక సరిపోయింది గానీ లేకపోతే... పెద్దమ్మతో అమ్మ కష్టసుఖాలో యిందాక నేను చెప్పాను చూశావ్? ఆ అబ్బాయేనే! అచ్చం చిరంజీవే అనుకో... నైలాన్ ఓణీల గుసగుసలో ... ఓహ్! ఎన్నైనా ఉండొచ్చు. ఆరేళ్ళ నించి యూనివర్సిటీ బురదలో పడి కొట్టుకుంటూ క్రిమికీటకాదుల జాబితాలో చేరిపోయే స్థితిలో వున్న నాకు నా టీనేజ్ జ్ఞాపకాలు.... పెద్దక్క పెళ్ళికి ఎంత హడావుడి?

డిన్నర్ అయిపోయిన తర్వాత, అలా గాల్లోకని బయలుదేరిన వాళ్ళం. సెకండ్ షో సినిమా కెళ్ళొచ్చాం, పెళ్ళిపందిరి కలకల లాడుతోంది. అతనింకా అలాగే హడావుడిగా... కాని... ముందు నుంచీ చూస్తూనే వున్నాను అతని కళ్ళలో ఆ అసంతృప్తి. యిప్పుడు మరింత స్పష్టంగా... మాటి మాటికీ మా దగ్గరికొచ్చి– అన్నీ ఓ.కే. కదా మాష్టారూ? ఏదైనా ప్రాబ్లం వుంటే చెప్పండి, మొహమాట పడొద్దు అంటూ కంగారు కంగారుగా.... మిస్ ఐన ఎవరినో, దేనినో వెదుక్కుంటూన్నట్టు, .... 'ఎదురు చూస్తున్న వాళ్ళెవరైనా' యింకా

రాలేదేమో? అనుకున్నాను. కానీ అతనికి 'ఆ' ధ్యాస కూడా వున్నట్టు లేదు.

ముహూర్తం దగ్గర పడుతోంది. అంతలో ఆ రభస... "మీరిలాంటి గొంతెమ్మ కోర్కెలు కోరతారని తెలిసే సాయంత్రం అంతా పనిగట్టుకు అడిగాను... [illegible] ఏమైనా కావాలా? అని... అప్పుడు మీరు మాట్లాడలేదు. యిప్పుడెలా? యింత అర్ధరాత్రి వేళ?"– ఉదయం నించి లేని దురుసు అతనిలో. "అంటే మీరు యిచ్చినపుడు నోరు మూసుకు తీసుకోవడం తప్ప, మేం అడిగినప్పుడు మాత్రం ఏవీ అందవన్నమాట– యిదేం మర్యాదయ్యా పెద్దమనిషీ?" మా రవిగాడు. గొడవ పెద్దదౌతోంది... భాష తెలుగు నించి యింగ్లీషులోకి మారుతోంది.. యిక లాభం లేదనుకుని మేం కలగజేసుకున్నాం... "సరే! మీకు కావలసినవి త్రిబుల్ ఫైవ్ సిగరెట్టు... తెస్తాను! కానీ ఈలోగా అనవసరంగా మర్యాదల వరకూ వెళ్ళిపోకండి!" పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ దురుసుగా బయటకు నడిచాడతను.

వయసుకు మించిన మాటలు, చేతలు... యీఒక్క విషయంలోనే కాదు... మధ్యాహ్నం నుంచీ అంతే. పెద్దవాళ్ళ మధ్య వున్నాననే స్పృహ అతనికి లేనేలేదు. పట్టుచీరల మధ్య తిరుగుతూ కూడా.. కనీసం విసుక్కుంటారనే 'యిది' కూడా లేకుండా. ఆశ్చర్యం ఏమిటంటే అతన్ని ఎవ్వరూ విసుక్కోకపోవడం. కనీసం యింత గొడవ యిక్కడ జరుగుతున్నా ఎవరి గొడవలో వాళ్ళు మునిగిపోయి వుండడం– వాడు అంతేలే అన్నట్టు! అతిగారాబం అనుకోవాలో లేకపోతే మరేం అనుకోవాలో...

అరగంట గడిచింది. అంత అర్ధరాత్రి వేళ ఎక్కడెక్కడ తిరిగాడో ఏమోగానీ, చేతిలో సిగరెట్టు కార్టన్! రేగిపోయిన జుట్టు, చెమటతో వంటికి అంటుకుపోయిన షర్టు, ఆయాసంతో ఎగసి పడుతున్న ఛాతీ... "మేం ఆడపెళ్ళివాళ్ళం కనక మాలో ఏదో లోపం చూపించి బ్రతిమాలించుకోవాలని మీ పంతం... కాని యింపాజిబుల్

# "డెంటల్ హెల్త్ క్విజ్"

1. లాలాజలం వుపయోగమేమిటి?
(1) ఉమ్మివేయడానికి (బి) పెదవులు తడుపుకోవడానికి (సి) నోటి మరియు దంత పరిశుభ్రత.

2. పిప్పి పన్ను వ్యాధిని ఎలా గుర్తించవచ్చును?
(ఎ) ఎక్స్‌రె మరియు యితర పరీక్షల ద్వారా (బి) చెవిలో పసరు పోయుడంద్వారా (సి) సూదితో గుచ్చడం ద్వారా.

3. నోటి దుర్వాసన ఎందుకు వస్తుంది?
(ఎ) మద్యం సేవించడంవల్ల (బి) దంత మరియు నోటి పరిశుభ్రత లోపించడంవల్ల (సి) పొగ త్రాగడంవల్ల.

4. జ్ఞాన దంతం అంటె యేమిటి?
(ఎ) జ్ఞానాన్నిచ్చే దంతం (బి) మూడవ విసురుడుదంతం (సి) రెండవ విసురుడు దంతం.

5. పన్ను తీయడాన్ని యేమంటారు?
(ఎ) ఎక్స్‌ట్రేక్షన్ (బి) ఎట్రాక్షన్ (సి) ఎంట్రాక్షన్.

6. పళ్ళెంతసేపు తోముకోవాలి?
(ఎ) 10-20ని.లు (బి) 5-10 ని.లు (సి) 3-4ని.లు.



7. పల్లు యే వయస్సు నుండి శుభ్రం చేసుకోవాలి?
(ఎ) స్థిరదంతాలు వచ్చినప్పటినుండి (బి) పాలదంతాలన్ని వచ్చిన తరువాత (సి) పల్లు దవుడలో వచ్చినప్పటి నుంచి.

8. పంటిగార (కాలిక్యులసీ)ను శుభ్రం చేయడాన్ని యేమంటారు?
(ఎ) పల్లు కడగడం (బి) స్కేరింగ్ (సి) టార్టార్ రిమూవింగ్.

9. 'ఫ్లోరోసిస్' వ్యాధి యే పల్లల్లో వస్తుంది?
(ఎ) స్థిర దంతాలకు (బి) పాలపల్లకు (సి) రెండు రకాల పల్లకు.

10. దవుడలో పాలపల్లన్నీ రావడానికి పట్టే కనీస కాలం.
(ఎ) ఒక సంవత్సరం (బి) మూడు సంవత్సరాలు (సి) రెండు సంవత్సరాలు.

11. పైదవుడ దంతాలకు, క్రింది దవుడ దంతాలకు ముఖ్యమైన భేదం.
(ఎ) పై పల్లకు రెండు మూలాలు– క్రింది పల్లకు మూడు మూలాలు (బి) పై పల్లకు మూడు మూలాలు. క్రింది పల్లకు రెండు మూలాలు (సి) పైపల్లకు ఒక మూలం– క్రింది పల్లకు రెండు మూలాలు.

12. పల్లులేని దవుడలను యేమంటారు?
(ఎ) డెంచ్యులస్ (బి) ఈడెంచ్యులస్ (సి) సెమి డెంచ్యులస్.

జవాబులు:

1. (సి) 2. (ఎ) 3. (బి) 4. (బి)
5. (ఎ) 6. (సి) 7. (సి) 8. (బి)
9. (ఎ) 10. (సి) 11. (బి) 12. (బి)

మాష్టారూ! యిక్కడున్నది- చిట్టిబాబు...” రొప్పుతూ సిగరెట్టు పెట్టి రవి చేతిలో పెడుతూ... వెనక్కి విరుచుకు పడిపోయాడు. కళ్ళు తిరిగినట్టున్నై... జనం... హడావుడి... సోడా... విసనకర్రలు... రవిగాడు డీలాపడిపోయాడు. ఉదయం నించి అతనితో ఎంతో మంచిగా ప్రవర్తించాం. చివర్లో... యీ గొడవతో.. ఛ! ఛ! రీసెర్చి స్కాలర్స్ అనే డిగ్నిటీ నిలబెట్టుకోలేకపోయాం! తెగబాధ పడుతున్నాడు వాడు. వాతావరణం అదోలా గుబులుగా అయిపోయింది....

ముహూర్తానికి యింక పదే నిమిషాలు. అతను కళ్ళు తెరచి చుట్టూ చూసుకొని- “లేవండి! లేవండి! ఏమిటిదంతా? యింత చిన్న విషయానికి”- అంటూ విసుక్కుంటున్నాడు చిన్నగా.... మొహం వాడిపోయి వుంది. కాని, కళ్ళల్లో ‘ఆ’ అసంతృప్తి బదులు ఏదో ఫ్రెష్‌నెస్.... నిద్రపోయి లేచినట్టుగా వున్నాడు.

## అతనెవరు?

చేతులు నేలకి నొక్కి పట్టి పైకి లేచాడు. పెళ్ళి కూతురూ, ఆమె తలిదండ్రులూ మండపంలో కూర్చుని వున్నారే గానీ చూపంతా యిటే- పాపం ఎంత బెంబేలు పడుతున్నా బయటకు రాలేని ‘స్థితి’!

మాధవి అతని దగ్గరి కెళ్ళి... “యిపుడెలా వుంది?”- అన్నాడు, లిమ్కా బాటిల్ అందిస్తూ...! “క్వైట్ ఆల్‌రైట్ కంగారు పడకండి”- అతని మాటల్లో హుందాతనం. “చాలా ఫూలిష్‌గా ప్రవర్తించాను. నన్ను క్షమించాలి” అంటూ అతని భుజాల మీద చేతులు వేశాడు రవి. అతను తడబడుతూ- “ప్లీజ్... పెద్దవారు... అలా అనకండి... ఫర్ గెటిట్” అంటూ నెమ్మదిగా రవి చేతుల్ని భుజాల మించి తీసి, రవికి షేక్ హేండిస్తున్నాడు. అతని కళ్ళలో చిన్న తడి. ఆ చిరునవ్వులో ఏదో మెత్తని తృప్తి. అతను మెల్లగా రవి చేతిని విడిపించుకుని పెళ్ళి పందిరి బయటకు నడుస్తున్నాడు... తను వచ్చిన పని పూర్తైంది అన్నట్టు.

“ఎంత ఉంచుకున్న దాని కొడుకైతే మాత్రం... మరీ యింత విడ్డూరమా? కనీసం తల్లిలేని పిల్లడనైనా లేదు... కాపురం చేసిన నాడు లేని అభిమానం కొడుకని చెప్పుకోవడానికి అడ్డొచ్చింది కాబోలు... ఈ పిలవని పేరంటానికి అంత దూరం నించి అంగలార్చుకుంటూ వచ్చాడు కుర్ర నాగన్న. అక్క పెళ్ళి- అక్క పెళ్ళి- అనుకుంటూ- వచ్చి గంగైనా ముట్టకుండా పరగడుపునించి అలా గొడ్డు తిరిగినట్టు తిరిగాడమ్మా బిడ్డ.... పలకరించిన నాధుడు లేడు... శోష కాక మరేం వస్తుంది?” ఎవరో నోరుగల బామ్మగారు. ష్‌ష్- పందిట్లో విసుగు, గుసగుస. అన్నింటికీ అతీతంగా బేండు మేళం హోరు.... మండపంలో బెల్లం, జీలకర్ర ఘట్టం....

